క్లుప్తంగా

సీపీఆర్‌తో ప్రాణాపాయం తప్పినట్టే..

సత్తుపల్లిటౌన్: గుండెపోటుకు గురైన వారికి సీపీఆర్ చేస్తే ప్రాణాపాయం నుంచి బయటపడతారని గంగారం పీహెచ్‌సీ వైద్యుడు అవినాష్ అన్నారు. సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మెప్మా, ఫైర్, పోలీస్, ఆర్టీసీ, మున్సిపల్ సిబ్బందికి సీపీఆర్(కార్డియో పల్మానరి రెసిక్షషన్)పై ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కమిషనర్ కె.సుజాత, సూపర్‌వైజర్ నర్సింహారావు, హెచ్‌ఏలు రాజా, శ్రీనివాస్, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ

ముదిగొండ: మండిగొండలోని రెండు పాఠశాలలోని విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు అందించారు. మంగళవారం ఎస్‌బీఐ స్టాఫ్ యూనియన్ సర్కిల్ హైద్రాబాద్ యూనియన్ డే సందర్భంగా మండలంలోని చిరుమర్రిఎస్సీ కాలనీ, మిట్టగూడెం కాలనీ పాఠశాలలోని విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు తదితర వస్తువులను ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి, రీజిలన్ సెక్రటరీ చిన్నప్పరెడ్డి, వెంకటకృష్ణలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మెయిన్ బ్రాంచ్ బ్యాంకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డీపీఆర్వో కుటుంబీకులకు పరామర్శ



సరస్వతి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డాక్టర్ ఎంవీ రెడ్డి దంపతులు

కల్లూరు: భద్రాద్రి కొత్తగూడెం డీపీఆర్‌ఓ శీలం శ్రీనివాస్ తల్లి ఇటీవల మృతి చెందగా మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ ఎంవీరెడ్డి దంపతులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాస్ తండ్రి రామకోటయ్య, సోదరులు వెంకటేశ్వరరావు, లింగయ్య, నాగేశ్వరరావులను పరామర్శించి ఓదార్చారు.

మండలంలో గాలిదుమారం, వర్షం



ట్రాక్టర్‌పై విరిగిపడ్డ చెట్టు కొమ్మ

ఎర్రుపాలెం: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం పెను గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. రుతుపవనాల రాకతో వర్షాలు కురియడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వెంకటాపురం గ్రామ సమీపంలో రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ట్రాక్టర్‌పై చెట్టు కొమ్మ విరిగిపడింది. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు.

నేడు రూరల్ పోలీస్‌స్టేషన్ ప్రారంభం

మధిర: మండలంలోని ఖాజీపురం సమీపంలో నిర్మించిన మధిర రూరల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని బుధవారం ప్రారంభించనున్నారు. ఉదయం 11 గంటలకు సీపీ విష్ణు ఎస్.వారియర్ భవనాన్ని ప్రారంభిస్తారని సీఐ ఒడ్డేపల్లి మురళి తెలిపారు. ఈమేరకు మధిరలోని సుందరయ్య నగర్‌లో తాత్కాలిక భవనంలో కొనసాగుతున్న పోలీసుస్టేషన్ నుంచి ఫర్నీచర్, ఫైళ్లను కొత్త భవనానికి తరలించారు. కాగా, రూరల్ పోలీస్‌స్టేషన్ ఎస్సైగా ఉప్పల్ రఫీ బాధ్యతలు స్వీకరిస్తారు.

బాధిత కుటుంబానికి చేయూత

సత్తుపల్లి: పట్టణానికి చెందిన సుధార హెర్బల్ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు డాక్టర్ కొనకళ్ల సుధారాణి కాకర్లపల్లికి చెందిన రోడ్డు ప్రమాద బాధితుడికి చేయూత నందించారు. కాకర్లపల్లి గ్రామానికి చెందిన కుంటా మారేష్, దేవి దంపతులు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మంచాన పడటంతో విషయం తెలుసుకున్న సుధారాణి మంగళవారం నెలకు సరిపడా బియ్యం, నిత్యావసరాలు అందించారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ఎమ్మెల్యే ఫండ్స్, ఎస్‌డీఎఫ్ నిధులు రూ.4 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు మంగళవారం ఎంపీపీ శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు గ్రామంలో డెబ్బైశాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గోవింద్ శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

విద్యారంగంలో వినూత్న అభివృద్ధి

ఘనంగా విద్యాదినోత్సవం



వైరారూరల్: విద్యార్థినికి పుస్తకాలను అందిస్తున్న ఎమ్మెల్యే రాములు నాయక్



సత్తుపల్లిటౌన్: ఉపాధ్యాయిలను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ మహేష్, ఎంపీపీ హైమావతి



పెనుబల్లి: పాఠశాలను ప్రారంభిస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

పెనుబల్లి/ తల్లాడ/ కల్లూరు/ కల్లూరురూరల్/ వేంసూరు: సీఎం కేసీఆర్ దార్శనికతో రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యారంగం వినూత్న అభివృద్ధి సాధించిందని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పెనుబల్లిలోని చింతగూడెం పాఠశాల, టేకులపల్లి ప్రాథమిక పాఠశాల, లంకపల్లిల బీసీ బాలికల వసతిపాఠశాలో, తల్లాడ మండలంలోని రెడ్డిగూడెం, మల్లవరం గ్రామాల్లోని పాఠశాలల్లో, కల్లూరు ప్రాథమిక పాఠశాలలో, కల్లూరు రూరల్‌కి చెందిన ముచ్చవరం, నారాయణపురం పాఠశాలల్లో, పెనుబల్లిలోని పెనుబల్లి లోని రాయుడుపాలెం ప్రభుత్వ పాఠశాలలో విద్యాదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను మంగళవారం వారు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ నిధులు మంజూరు చేస్తుందన్నారు. రాష్ట్రంలో 30 వేల ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, వీటిలో మొదటి దశలో 10 వేల పాఠశాలల్లో మన ఊరు – మన బడి కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం నూతన తరగతి గదులను, మధ్యాహ్న భోజనంతో పాటు రాగిజావ ఇచ్చే ఏర్పాట్లను పరిశీలించారు. విద్యాశాఖా నుంచి నూతన ఏకరూప దుస్తులు, నూతన పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలల్లో ఎంపీపీ శ్రీనివాసరావు, మల్లవరం, రెడ్డిగూడెం సర్పంచులు సామ్రాజ్యం, నిర్మల, రైతుబంధు మండలాధ్యక్షుడు వెకంట్‌లాల్, వైరా ఎఎంసీ వైస్ చైర్మన్ భద్రరాజు, ఎండీఓ రవీంద్ర రెడ్డి, ఎంఈఓ దామోదరప్రసాద్, ఎస్సై సురేష్, జోన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, కోటిరెడ్డి, రామారావు, మురళి, వెంకటేశ్వరరావు, వీరకృష్ణ, జీవీఆర్, కాంపల్లి రాము, నరసింహారావు, సత్యం, వెంకటి, కల్లూరులో.. ఆర్డీఓ సీహెచ్ సూర్యనారాయణ, తహసీల్దార్ బాబ్జిప్రసాద్, ఎంపీడీఓ రవికుమార్, ఎంఈఓ దామోదర ప్రసాద్, హెచ్‌ఎం కృష్ణయ్య, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపీపీ రఘు, జెడ్పీటీసీ అజయ్‌కుమార్, రైతు సమితి మండల కన్వీనర్ లక్కినేని రఘు, జెడ్పీటీసీ మోహన్‌రావు, ఎంపీపీ అలేఖ్య, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ మహాలక్ష్మి, శ్రీనివాసరెడ్డి, అశోక్‌కుమార్, వెంకట్రావు, నాగదాసు, జయమ్మ, వైస్ ఎంపీపీ శ్రీలక్ష్మీ వెంకటకృష్ణరెడ్డి, శంకర్‌రెడ్డి, సోమిరెడ్డి, రమేష్, రాయుడుపాలెం సర్పంచ్ వెంకటేశ్వరరావు, ప్రసాద్, ప్రసాద్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కొణిజర్ల/వైరారూరల్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కొణిజర్ల జిల్లా పరిషత్‌పాఠశాలలో, వైరా మండలంలోని రెబ్బవరం జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ పాఠశాలలో రూ.48 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, విద్యార్థులకు రాగి జావా కేంద్రాలను ప్రారంభించారు. డిజిటల్ తరగతి గదులను ప్రారంభించి విద్యార్థులతో కలిసి తరగతులు వీక్షించారు. అనంతరం విద్యార్థులకు నూతన యూనిఫాం లను అందించారు. మన ఊరు – మన బడి పనులు సమర్థవంతంగా నిర్వహించినందుకు గాను సర్పంచ్ రామారావు, ఏఈ బి.సురేష్‌లను ఘనంగా సత్కరించారు. అంతకు ముందు విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలు, జాతీయ నాయకుల వేషధారణాలతో ఎమ్మెల్యే రాములు నాయక్‌కు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమాలల్లో ఎస్‌ఎంసీ చైర్మన్ వెంకన్న, ఎంపీడీఓ రమాదేవి, తహసీల్దార్ సైదులు, ఎంఈఓ శ్యాంసన్, ఎంపీటీసీ స్వర్ణలత, హెచ్‌ఎం పుల్లయ్య, మౌలానా, సుడా కృష్ణ, ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, ఎంపీపీ పావని, జెడ్పీటీసీ కనకదుర్గ, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు లాల్ మహ్మద్, సర్పంచ్ రామారావు, ఎంపీటీసీ రమేష్, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ సీతారాములు, నాయకులు వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, కృష్ణార్జున్‌రావు, హెచ్‌ఎం శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మధిర/ఎర్రుపాలెం: మధిర పట్టణంలోని వంగవీడు ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను, వంటశాలలను, మౌలిక వసతులను, మంచినీటి ట్యాంకును జిల్లా కలెక్టర్ వీపి గౌతమ్‌తో కలిసి జెడ్పీ చైర్మన్ కమల్ రాజ్ ప్రారంభించారు. ఎర్రుపాలెం మహాత్మా జ్యోతి బాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల బాలికల గురుకుల విద్యాలయంలో, ఎర్రుపాలెం మండలంలోని పెద్దగోపవరం ప్రాథమిక పాఠశాలలో విద్యాదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ పాల్గొని పాఠశాలల్లో అభివృద్ధి పనులను ప్రారంభించి, విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం, బెడ్ షీట్‌లను పంపిణీ చేశారు. పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అదే విధంగా ఎర్రుపాలెం మండలకేంద్రలోని పాఠశాలలో సూపరింటెండెంట్ సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వంచారు. బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్‌లో, జెఈఈ, ఎంసెట్ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి మెమొంటోలను అందించారు. ఇనగాలి పాఠశాలలో హెచ్‌ఎం శ్రీను, సెక్రటరీ రాజేశ్వరిల విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు అందించారు. కార్యక్రమాలల్లో ప్రిన్సిపల్స్ నిరోషా, పద్మావతి, మున్సిపల్ చైర్ పర్సన్ లత, వైస్ చైర్ పర్సన్ విద్యాలత, భరత్ విద్యాసంస్థల డైరెక్టర్ వెంకటరెడ్డి, ఎంపీపీలు శిరీష, లలిత, మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, తహసీల్దార్ తిరుమలాచారి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎస్సై సురేష్, ఎంఈఓ ప్రభాకర్‌రావు, గ్రామ సర్పంచ్‌లు పద్మావతి, శివాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ కిశోర్, ఎస్‌ఎంసీ చైర్మన్ సత్యావతి, హెచ్‌ఎం సంగిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సత్తుపల్లిటౌన్/సత్తుపల్లిరూరల్: పట్టణంలోని పాత సెంటర్ హైస్కూల్‌లో హెచ్‌ఎం చిత్తలూరి ప్రసాద్ అధ్యక్షతన విద్యాదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు రాగిజావ పంపిణీని మున్సిపల్ చైర్మన్ మహేష్, ఎంపీపీ హైమావతి ప్రారంభించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ హెచ్‌ఎంగా ఎంపికైన చిత్తలూరి ప్రసాద్‌ను అభినందించారు. విద్యార్థుల సమోదుకు కృషి చేసిన ఉపాధ్యాయులను సత్కరించారు. సదాశివునిపేట విద్యార్థులు విషధారణలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తంబూరి సరస్వతి, దామోదర్‌రెడ్డి దంపతులు విద్యార్థులకు జత టీషర్ట్‌లు, రాగిజావ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలల్లో జెడ్పీటీసీ రామారావు, ఎంఈఓ రాములు, మోబినా తదితరులు పాల్గొన్నారు.



మధిర: విద్యార్థినికి పుస్తకాలు అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్, తదితరులు



ముదిగొండ: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ముదిగొండ: ముదిగొండ జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, న్యూలక్ష్మీపురం కేజీబీవీలో మంగళవారం విద్యాదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల, కళాశాలలో జాతీయ జెండా ఆవిష్కరించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం పుస్తకాల ప్రదర్శన, సైన్స్ ఎగ్జిబిషన్, సైన్స్ ప్రయోగాల ప్రదర్శన నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, ఎస్‌ఎంసీ చైర్మన్ ప్రభాకర్, వైస్ ఎంపీపీ దామోదర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యాయులు, డీఐఓ రవి బాబు, ప్రిన్సిపల్ శ్రీనివాస్, ప్రత్యేకాధికారిణి ఇందిర, సర్పంచ్ కన్నయ్య, ఎంపీడీఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బోనకల్: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామాల్లో చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఇందిరాజ్యోతి పాల్గొన్నారు.

కారేపల్లి: మండలంలోని కారేపల్లి కస్తూర్బా గాంధీ విద్యాలయం, మోడల్ స్కూల్, కారేపల్లి హైస్కూల్‌లో విద్యార్థులకు పుస్తకాలు, దుస్తుల పంపిణీ కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమాల్లో ఎంపీడీఓ చంద్రశేఖర్, జెడ్పీటీసీ జగన్ నాయక్, ఎంపీఓ శ్రీనివాసరావు, మోడల్ ప్రిన్సిపాల్ అక్తర్, కస్తూర్బా ఎస్‌ఓ జాన్సీసౌజన్య పాల్గొన్నారు.

చింతకాని: మండలంలోని కొదుమూరు ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ పర్చగాని తిరుపతి కిషోర్ జాతీయ జెండా ఆవిష్కరించి, విద్యార్థులకు నోటుపుస్తకాలను అందించారు.

పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి



చింతకాని: ప్రొద్దుటూరులో గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ సీఈఓ అప్పారావు

చింతకాని/సత్తుపల్లిరూరల్: పుస్తక పఠనాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని జెడ్పీ సీఈఓ వి.అప్పారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. చింతకాని మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని జెడ్పీ సీఈఓ మంగళవారం ప్రారంభించారు. సత్తుపల్లి మండలంలోని కాకర్లపల్లి పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఉమామహేశ్వరరావుతో పాటుగా సర్పంచ్ రమాదేవి, ఎంపీడీఓ సీహెచ్ సుభాణిలు ప్రారంభించారు. అనంతరం ఎంపీడీఓ సీహెచ్ సుభాషిణి, ఎంపీఓ కృష్ణలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి రోజు పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని తెలిపారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, కథల పుస్తకాలు, వార్తా పత్రికలతో పాటు పురాణ, ఇతిహాస గ్రంథాలతో పాటు పలు రకాల పుస్తకాలు ఉంటాయన్నారు. గ్రంథాలయ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాలల్లో ఎంపీపీ పూర్ణయ్య, గ్రామసర్పంచ్ రాజేష్, ఎంపీటీసీ భారతమ్మ, మండల పంచాయతీ అధికారి రవీంద్ర ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రణీత, రైతుబంధు సమితి సభ్యులు పుల్లయ్య, ఉపసర్పంచ్ పెద్దిరాజు, ఎంపీటీసీ పుష్పావతి, ఎంపీఓ కృష్ణ, ఆర్టీసీ విలేజ్ ఆఫీసర్ పిచ్చారావు, పంచాయతీ కార్యదర్శి చైతన్య, నాగేశ్వరరావు, ప్రసాద్, వెంకటేష్, వెంకటేశ్వరరావు, వెంకటాచారి, ఐసీడీఎస్ టీచర్లు, ఐకేపీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



సత్తుపల్లిరూరల్: కాకర్లపలిల్లో గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న ఉమామహేశ్వరరావు

తాగునీరు అందించాలని ఆందోళన



సింగరేణి గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న గ్రామస్తులు



డ్రెయినేజీలో ఉన్న మంచినీటి పైపులైన్లు

కారేపల్లి: స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని సింగరేణి గ్రమస్తులు కారేపల్లి పంచాయతీ ఎదుట ఆందోళన చేపట్టారు. కారేపల్లి (సింగరేణి) గ్రామ పంచాయతీ 11వ వార్డు జంగల్ బజార్ సెంటర్‌లో.. డ్రెయినేజీలో భగీరథ తాగునీటి పైపులైన్లు ఉండటంతో తాగునీరు కలుషితమై రోగాల భారీన పడుతున్నామని ఆందోళన చేపట్టడంతో సమచారం అందుకున్న ఎంపీఓ శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి యాకలక్ష్మిలు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. డ్రెయినేజీలో తాగునీటి పైపు లైన్లు ఉండటంతో ఎంపీఓ శ్రీనివాసరావు గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పైపు లైన్లు తొలగించి సీసీరోడ్డుకు పక్కనే నూతన పైపులు నిర్మించాలన్నారు. అప్పటివరకు మంచినీటిని ట్యాంకర్లతో అందించాలని గ్రామ కార్యదర్శి యాకలక్ష్మిని ఆదేశించారు.

ఎరువులు, విత్తనాలు ప్రభుత్వమే అందించాలి



తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న ఏఐపీకేఎస్ నాయకులు

సత్తుపల్లిటౌన్: ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎరువులు, విత్తనాలు ప్రభుత్వమే ఉచితంగా అందించాలని ఏఐపీకేఎస్ డివిజన్ కార్యదర్శి ఒగ్గు నాగిరెడ్డి డిమాండ్ చేశారు. అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సత్తుపల్లిలో ప్రదర్శన నిర్వహించి తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. కల్తీ విత్తనాలు, ఎరువులతో రైతాంగాన్ని మోసగిస్తున్న దళారులను ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. పోడు భూములకు, గిరిజనులకు, ఇతర పేదలకు పట్టాలివ్వాలని, ఇతర రైతులకు వడ్డీలేని రుణాలు అందించాలన్నారు. నాయకులు భాస్కర్, ప్రసాద్, శ్రీను, శరత్, వెంకటేష్, దుర్గా, విజయ్‌నిర్మల, మారేశ్వరి పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

పెనుబల్లి: ఖరీఫ్‌లో ప్రభుత్వం రైతాంగానికి అన్ని విధాలుగా ఆదుకోవాలని మండల అఖిలభారత ప్రగతి శీల నాయకులు పెనుబల్లి తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందించారు. రైతు బంధుతో పాటు వ్యవసాయ ఉపకరణాలను అందించాలని, పంట రుణాలను పూర్తిగా రద్దు చేసి, కొత్త రుణాలను అందజేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం కల్లూరు డివిజన్ ఉపాధ్యక్షుడు ప్రసాద్, వెంకటేశ్వరరావు, నాగయ్య, సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా మండల కార్యదర్శి లాజరు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పొడిగించాలి



తహసీల్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

చింతకాని: కులవృత్తులకు ప్రభుత్వం అందించే రూ.లక్ష సహాయానికి దరఖాస్తు గడువును పొడిగించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహసీల్ ఎదుట సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిని తహసీల్దార్ మంగీలాల్‌కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్టిఫికెట్ల జారీలో జాప్యం జరగుతున్నందున అనేక మంది వృత్తిదారులు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని తెలపారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గోపాలరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జానికిరాములు, అధ్యక్షుడు ఉపేందర్, నాయకులు వీరబాబు, రాము, గోపయ్య, కృష్ణమూర్తి, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

వైరాలో రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరంలో పాల్గొన్న మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు

వైరా: తలసేమియా చిన్నారుల కోసం మార్పు స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో మంగళవారం వైరా వాసవీ కల్యాణ మండపంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రముఖ వైద్యుడు డాక్టర్ జట్ల రంగారావు, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరభద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సుమారు 50 మంది యువతీ యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు రజిత, మోహనరావు, సుధీర్, ప్రేమ్‌కుమార్ వెంకటేష్, రోషన్‌బేగ్, అఫ్రీన్, నాగరాణి, వీణాకుమారి పాల్గొన్నారు.

విద్యార్థికి సత్కారం

సత్తుపల్లి: సత్తుపల్లి ఎస్‌బీఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాదినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం నీట్ పరీక్షల్లో మెడిసిన్ సీటు సాధించిన కళాశాల విద్యార్థి రాహుల్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రవీణ్‌కుమార్, సతీష్‌కుమార్, తిరుమలయ్య, ప్రసాద్‌బాబు, నర్సింహారావు, శ్రీనివాస్, అయూబ్‌ఖాన్, రాంబాబు, నర్సింహారావు, రవికుమార్, రమేష్, నిక్కత్, అనసూర్య, భూలక్ష్మి, వసంత, మస్తాన్, గంగరాజు, సంపత్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించాలి

మధిర: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్ కోరారు. ఈ విషయమై మంగళవారం స్థానిక తహసీల్ వద్ద సీపీఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలక ప్రభుత్వాలు పేదలకు కనీసం ఇళ్లు, ఇళ్ల స్థలాలు అందించడంలో విఫలమెయ్యారని తెలిపారు. అంతేకాకుండా రైతులకు రూ.లక్ష రుణమాఫీ, దళిత బంధు, నూతన రేషన్‌కార్డులు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నరసింహారావు, భాస్కరరావు, మురళి, సైదులు, ప్రభాకర్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం



ప్రచారం నిర్వహిస్తున్న మల్లు నందిని

మధిర: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మల్లు నందిని విక్రమార్క తెలిపారు. మధిర పట్టణంలోని 11, 12, 22 డివిజన్లలో సోమవారం రాత్రి హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే కార్యక్రమాలను వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇంటికి రూ.5లక్షలు, రూ.2 లక్షల రైతు రుణమాఫీ, రూ.500కే గ్యాస్ సిలిండర్ లతో పాటుగా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఖమ్మంలో జరిగే ముగింపు పాదయాత్ర సభకు ప్రజలు వేలాదిగా తరలిరావాలన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటరమణ గుప్తా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కిషోర్, రంగా హనుమంతరావు, మున్సిపల్ కౌన్సిలర్ ధనికుమార్, బాలరాజు, నవీన్ రెడ్డి, రవికుమార్, జహంగీర్, విజయ్ కుమార్, రామారావు, ఉద్దండయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరికలు



కాంగ్రెస్‌లో చేరిన వారితో భట్టి విక్రమార్క

బోనకల్: మండలంలోని పెద్దబీరువల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు యనమద్ది వెంకటేశ్వరావు ఆధ్వర్యంతో మంగళవారం పాదయాత్రలో ఉన్న సీఎల్పీనేత మల్లు భట్టివిక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో రెడ్డిబోయిన వీరబాబు, జమ్ముల నరసింహారావు, పంది శ్రీనివాసరావు, మార్త గోపి, దొంతుబోయిన భద్రయ్య, గంగుల రాంబాబు, ఇండ్ల దావీదుతో పాటు మరికొంత మంది ఉన్నారు. కార్యక్రమంలో మోహన్‌రావు, రామారావు తదితరులు ఉన్నారు.

మట్టా దయానంద్ సమక్షంలో..

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో పలు కుటుంబాలు మంగళవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మట్టా దయానంద్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కాంగ్రెస్ తోనే ప్రజలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆత్మకమిటీ మాజీ చైర్మన్ నున్నా రామకృష్ణ, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నకేశరరావుదొడ్డా శ్రీనివాసరావు, రఫీ, ఎండి కమల్‌పాషా, సుబ్బారెడ్డి, భరత్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

విద్యుత్ స్తంభంపై మంటలు

మధిర: మధిర 18వ వార్డు లడక బజార్‌లోని విద్యుత్ స్తంభంపై మంగళవారం సాయంత్రం మంటలు వచ్చాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు ఎగిసిపడడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. జనావాసాల మధ్య ఉన్న స్తంభం నుంచి మంటలు వస్తుండడంతో ఏదైనా ప్రమాదం జరుగుతుందేమోనని భయపడ్డారు. అంతేకాక విద్యుత్ పరికరాలు దగ్ధమవుతాయని సరఫరా నిలిపివేశారు.

రెండు మోటార్ సైకిళ్లు ఢీ వ్యక్తికి గాయాలు

మధిర: మధిర పట్టణ సమీపంలోని పీవీఆర్ కల్యాణ మండపం వద్ద మంగళవారం రెండు మోటార్ సైకిళ్లు ఢీ కొనగా ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. కల్లూరు మండలం చిన్న కోరుకొండి గ్రామానికి చెందిన బొమ్మిడి మార్తమ్మ తన కుమారుడు కోటయ్య మోటార్ సైకిల్ పై మధిరకు వస్తున్నారు. ఈ క్రమంలో ఎదురుగా వచ్చిన మోటార్ సైకిల్ ఢీ కొనడంతో ఆమెకు గాయాలు అయ్యాయి. క్షతగాత్రురాలిని ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ దోర్నాల రామకృష్ణ, జ్యోతి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో..



గాయపడిన రామారావు

మధిర పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జిపై మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న ఒక వ్యక్తి అదుపుతప్పి కింద పడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ఎర్రుపాలెం మండలం పెగళ్లపాడు గ్రామానికి చెందిన సగ్గుర్తి రామారావు తన తల్లితో కలిసి మోటార్ సైకిల్‌పై మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు గ్రామంలో మంగళవారం జరిగిన ఒక శుభకార్యానికి హాజరై తిరిగి ఇంటికి వెళ్తున్నారు. ఈ క్రమంలో మోటార్ సైకిల్‌పై అదుపుతప్పి కింద పడటంతో రామారావుకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడిని ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులు మధిర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.